# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–1 8, జనవరి, 2015

వరంగల్ నగరం రానున్న రోజుల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుంది కాబట్టి ఇప్పటి నుండే నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేసుకోవాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ముఖ్యంగా రవాణా రంగంపై ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. గురువారం రాత్రి మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మీకాంతరావు నివాసంలో ముఖ్యమంత్రి వరంగల్ నగర రవాణా వ్యవస్థపై సమీక్ష జరిపారు. 150 ఫీట్ల మేర విస్తరించాల్సిన 5 రహదారులను గుర్తించారు. 1. మడికొండ నుండి హన్మకొండ చౌరస్తా మీదుగా నర్సంపేట రోడ్డు వరకు, 2. హంటర్ రోడ్డు, 3. ఆర్ఇసి–కేయుసి రోడ్డు, 4. పెట్రోల్ పంపు– కరీంనగర్ రోడ్డు, 5. కడిపికొండ బైపాస్ రోడ్డు.

వరంగల్ నగరంలో ప్రస్తుతం ఉన్న రెండు బస్టాండ్లు నగరం మధ్యలో ఉన్నాయని, వీటికి అదనంగా మరో రెండు బస్ టెర్మినల్స్ విశాలంగా నిర్మించాల్సి ఉందన్నారు. వరంగల్, ఖాజీపేట రైల్వే స్టేషన్లలో కూడా భవిష్యత్తులో రద్దీ పెరుగుతుందని, దీనికి అనుబంధంగా కూడా రైల్వే స్టేషన్ల విస్తరణ జరగాల్సి ఉందన్నారు. దాని కోసం స్థల సేకరణ జరపాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ ఎక్కువగా ఉండే జంక్షన్లలో ఫ్లైఓవరు, అండర్ వే నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

### అర్హులందరికి పెన్షన్లు ఇవ్వాలి

తమది పూర్తిగా పేద ప్రజల పక్షపాత ప్రభుత్వమని, సంక్షేమ పథకాల అమలు కోసం ఎంత ఖర్చయినా వెనకాడేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే 3,800 కోట్ల రూపాయల వరకు పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్నామని, మరికొంత భారం పడినా భరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్లు

అందని వారి నుండి దరఖాస్తులు స్వీకరించి, విచారణ జరిపి అందివ్వాలన్నారు. ప్రజలు కూడా ఆందోళన చెందవద్దని, అర్హులందరికి పెన్షన్లు వస్తాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. కంప్యూటర్లలో అప్‌లోడ్ కాకున్నా సిద్ధం చేసుకున్న జాబితా ప్రకారం పేదలకు రేషన్ బియ్యం ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు.

స్పీకర్ మధుసుధనాచారి, డిప్యూటి సిఎం డా.టి.రాజయ్య, ఎంపి సీతారామ్‌నాయక్, ఎమ్మెల్యేలు సురేఖ, రమేష్, రెడ్యానాయక్, యాదగిరిరెడ్డి, ధర్మారెడ్డి, కలెక్టర్ కిషన్, జాయింట్ కలెక్టర్ పౌసోమి బసు తదితరులు పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం